# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 101 | ఆదివారం ,24 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## చర్లపల్లి-తిరుపతి మధ్య కొత్త ఎక్స్ ప్రెస్ రైలు..

-రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటన

-నల్గొండ - కడప మార్గంలో ప్రయాణించనున్న రైలు

-ఈ నెల 28న ప్రారంభం కానున్న తిరుపతి - చర్లపల్లి రైలు

2




## గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు..

# తెలంగాణ కేబినెట్ ఆమోదం

-కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

-రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం భేటీ

-తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు కేబినెట్ పచ్చజెండా



తెహల్కా న్యూస్: గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సంబంధిత పనుల కోసం నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. 2లో..

# రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి:మంత్రి సీతక్క



తెహల్కా న్యూస్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన,సామాజిక భద్రత,విద్యా పురోగతి, జీవనోపాధి బలోపేతం లక్ష్యంగా ఈ వారోత్సవాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.మహిళా వారోత్సవాల నిర్వహణ, కార్యక్రమాల షెడ్యూల్,ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్,మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,డైరెక్టర్ శృతి

## వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెహల్కా న్యూస్: దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.శనివారం బోయిగూడ లోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు.2022 లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు.ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని,యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ 2లో..

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం



-ఐసీఏఐ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్

-చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచన

-సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని ఆకాంక్ష

తెహల్కా న్యూస్: భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2లో..

## ఏఐ కాప్ రైటర్...

### యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్

-'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు

-అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్

-10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం



తెహల్కా న్యూస్: పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. 2లో..

# యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా...?

### బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్



తెహల్కా న్యూస్: బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్..బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు.ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు.వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని..ఫ్యూచర్ 2లో..

# తెలంగాణలో భానుడి ఉగ్రరూపం..



-తెలంగాణలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలులు వడదెబ్బ కారణంగా

-రాష్ట్రవ్యాప్తంగా 34 మంది మృతి

-కుమ్రం భీం జిల్లాలో రికార్డు స్థాయిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

-18 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ రానున్న నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## సూర్యాపేట జిల్లాలో మరో రాజకీయ హత్య..

-సూర్యాపేట జిల్లా యర్కారంలో ఘటన

-మాజీ సర్పంచ్ చింతలపాటి మధు హత్య

-పాత రాజకీయ కక్షలే కారణమని పోలీసుల ప్రాథమిక అంచనా

-గ్రామంలో ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు

తెహల్కా న్యూస్: సూర్యాపేట జిల్లాలో రాజకీయ కక్షలు మరోసారి రక్తపాతం సృష్టించాయి. యర్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ చింతలపాటి మధును గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మధును గ్రామంలోనే హత్య చేసి, మృతదేహాన్ని మూడు ముక్కలుగా నరికి మూడు గోనె సంచుల్లో కట్టి గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఎస్పీ కాలువలో పడేసి దుండగులు పరారయ్యారు. 2లో..

## భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర కీలకం

భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ల (సీఏ) పాత్ర అత్యంత కీలకంగా మారుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని సూచించారు. సీఏలు వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగా ఎదగాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలానుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ)ని వృత్తిలో భాగంగా చేసుకోవాలని ఆయన అన్నారు. ముున్ముందు పన్నులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో సీఏల అవసరం చాలా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని మరవకూడదని సూచించారు.

## తెలంగాణలో భానుడి ఉగ్రరూపం..

తెలంగాణ రాష్ట్రం భానుడి భగభగలతో అగ్నిగుండంలా మారుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిప్పుల వర్షం కురుస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత, వడగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతూ, రాష్ట్రంలో ఇప్పటివరకు వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ శాఖ రాష్ట్రంలోని 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. పగటిపూట బయటకు రావాలంటేనే ప్రజలు భయపడి ఇళ్లకే పరిమితమవుతున్నారు. నిన్న రాష్ట్రంలోనే అత్యధికంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)లో 46.5 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల, నిజామాబాద్, సూర్యాపేట సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46.4 డిగ్రీలుగా రికార్డయ్యాయి. మొత్తంగా రాష్ట్రంలోని 16 జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 46.2 నుంచి 46.5 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. నిన్న ఒక్కరోజే 244 మండలాల్లో తీవ్రమైన ఎండల ప్రభావం కనిపించింది. సూర్యాపేట జిల్లాలోని 22 మండలాల్లో, మంచిర్యాల, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో 18 చొప్పున మండలాల్లో వడగాలులు వీచాయి. సాధారణంగా సూర్యాస్తమయం తర్వాత వాతావరణం చల్లబడుతుంది. కానీ, గాలిలో తేమ శాతం పూర్తిగా పడిపోవడంతో రాత్రిపూట కూడా వేడి సెగలు, ఉక్కపోత తగ్గడం లేదు. గురువారం రాత్రి హైదరాబాద్, హకీంపేట, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి ప్రధాన నగరాల్లో సాధారణం కంటే 2.7 నుంచి 4.7 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రజలు రాత్రుళ్లు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రత ఇలాగే కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించాయి. ఈనెల 26 వరకు పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొన్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## సూర్యాపేట జిల్లాలో మరో రాజకీయ హత్య..

సూర్యాపేట జిల్లాలో రాజకీయ కక్షలు మరోసారి రక్తపాతం సృష్టించాయి. యర్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ చింతలపాటి మధును గుర్తుతెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మధును గ్రామంలోనే హత్య చేసి, మృతదేహాన్ని మూడు ముక్కలుగా నరికి మూడు గోనె సంచుల్లో కట్టి గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఎస్పీ కాలువలో పడేసి దుండగులు పరారయ్యారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో పాత రాజకీయ వైషమ్యాలే ఈ హత్యకు కారణంగా పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన అప్పటి సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో చింతలపాటి మధు ప్రధాన నిందితుడుగా ఉన్నారు. ఈ ఘటనతో యర్కారం గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది.

## చర్లపల్లి-తిరుపతి మధ్య కొత్త ఎక్స్ ప్రెస్ రైలు..

హైదరాబాద్ నుంచి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. చర్లపల్లి – తిరుపతి మధ్య రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రారంభిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కొత్త రైలు నల్గొండ–కడప మార్గంలో ప్రయాణిస్తుందని తెలిపింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారికి తిరుపతి చేరుకోవడం సులభమవుతుంది. ఇప్పటి వరకు హైదరాబాద్ నుంచి తిరుపతికి పద్మావతి ఎక్స్‌ప్రెస్ వరంగల్ – విజయవాడ మార్గంలో, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మహబూబ్ నగర్ – గుత్తి మార్గంలో, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వందేభారత్ రైళ్లు నల్గొండ – గుంటూరు మార్గంలో నడుస్తున్నాయి. ఇప్పుడు ప్రవేశపెట్టిన కొత్త రైలు ప్రత్యామ్నాయ మార్గంలో అందుబాటులోకి రానుండటం గమనార్హం. ఈ సర్వీస్ ఈ నెల 28న ప్రారంభం కానుంది.ఇప్పటి వరకు చర్లపల్లి – తిరుపతి మార్గంలో ప్రత్యేక రైలుగా నడిచిన సర్వీసును ఇక నుంచి రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా కొనసాగిస్తారు. తిరుపతి నుంచి గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు బయలుదేరి రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం రోడ్, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా మరుసటి రోజు ఉదయం 8.25 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. అలాగే, చర్లపల్లి నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు బయలుదేరి టీటీనగర్, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, మార్కాపురం రోడ్, గిద్దలూరు, నంద్యాల, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట మీదుగా ప్రయాణించి శనివారం ఉదయం 7.30 గంటలకు తిరుపతి చేరుకోనుంది.

# గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు.. తెలంగాణ కేబినెట్ ఆమోదం

గోదావరి పుష్కరాల కోసం రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సంబంధిత పనుల కోసం నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని కేబినెట్ నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్ స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

# రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్,మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మహిళా సంఘాలను ఆర్థికంగా,సామాజికంగా మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఇది మహిళల ఆర్థిక శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ నెల 25న నిర్మాణం పూర్తయిన 100 గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో కొత్త భవనాల నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించనున్నారు.82 అంగన్‌వాడీ కేంద్ర భవనాల ప్రారంభోత్సవం,ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ,జిల్లా స్థాయి లోన్ మేళాలు కూడా జరుగనున్నాయి. 26వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడిచే 553 ఆర్టీసీ బస్సులను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. హైదరాబాద్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించడంతో పాటు "బాల్య వివాహం బతుకు ఆగం" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 27వ తేదీన మహిళా భద్రత, పోక్సో చట్టంపై అవగాహన సదస్సులు, లోకల్ కమిటీలు,ఇంటర్నల్ కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నారు.28వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా అధికారిక కార్యక్రమాలు ఉండవని తెలిపారు.29వ తేదీన మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇన్క్యుబేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు మానవ అక్రమ రవాణా నిరోధక విధానాన్ని ఆవిష్కరించనున్నారు.జిల్లా స్థాయిలో మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు,మండల సమాఖ్య సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన "అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమం, చిన్నారులకు యూనిఫార్మ్‌ల పంపిణీ, మహిళల అక్షరాస్యత పెంపొందించేందుకు చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమ విజయోత్సవాలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపేలా,మహిళా సాధికారతకు కొత్త దిశానిర్దేశం చేసేలా మహిళా వారోత్సవాలను నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

# వికసిత భారత్ లక్ష్యంలో యువతదే కీలక పాత్ర

ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని,యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.

**స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణ**

స్టార్టప్స్,యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు.రోడ్లు,ఎయిర్‌పోర్టులు,రైల్వేలు,మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు.యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఐఓటి వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు,స్పేస్,డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు.చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయన్నారు.2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు,కాలేజీలు,పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు.భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు.2014 కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా,ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు.మైనింగ్,బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు.మైనింగ్,ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

# ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్

పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషాపరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా 'ఏఐ కాప్‌రైటర్' అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ఏఐ కాప్‌రైటర్ యాప్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవిష్కరించారు. అనంతరం దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు



నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందని తెలిపారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్పారు. న్యాయానికి భాష అడ్డంకిగా ఉండకూడదన్న లక్ష్యంతో ఏఐ వినియోగిస్తున్నట్లు చెప్పారు. మొదట హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్ స్టేషన్‌లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లాక్లౌడ్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్లు చెప్పారు.

# యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా...?

బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్..బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు.ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని..ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు.మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలా? వద్దా? హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ,పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు.నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు.ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు.తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు.స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపడ్డారు.

# గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ డిమాండ్లకు మద్దతు ప్రకటించిన జనసేన నాయకులు : ప్రేమ కుమార్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 23,

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు మరియు గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు మద్దతు కోరిన వెంటనే ధర్నా ప్రదేశానికి చేరుకున్న కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కార్మికులను పరామర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న 31 రూపాయల రేటును 51 రూపాయలకు పెంచాలని,



కార్మికుల కుటుంబాల భద్రత దృష్ట్యా 10 లక్షల నుండి 20 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం పెంచాలని, అలాగే కార్మిక సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రమజీవుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరియు తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు, కొల్లా శంకర్, బోగాదివెంకటేశ్వ రావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, మాధవ్ రావు, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు మరియు జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్లతో ఆలయఅనుబంధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.43.80 కోట్లతో వేద పాఠశాలకు శంకుస్థా పన.రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండ పం నిర్మాణానికి శంకుస్థాపన. రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గా నికి పై కప్పు నిర్మాణానికి శంకుస్థా పన. రూ.1.35 కోట్లతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మా ణానికి శంకుస్థాపన. రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్,దీక్షాపరు ల సదనం నిర్మాణానికి శంకుస్థాప న చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి తో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సు ఖేందర్ రెడ్డి,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,కొండా సు రేఖ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎం పీలు వేం నరేందర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలు వురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఉ న్నతాధికా



రులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి ఆశీర్వచనం,లడ్డు ప్రసాదం,అందించారు.

# హనుమాన్ లక్ష్మీనర్సింహ రైస్ మి ల్లులను ఆక స్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి







యాదాద్రి భువనగిరి తేహెల్క న్యూస్:

వలిగొండ మండల కేంద్రంలోని హ నుమాన్,లక్ష్మీ నర్సింహ రైస్ మిల్లు లను ఈ రోజు భువనగిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కుంభం అని ల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు,నిల్వ లు,రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలపైవివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ... గత ఖరీఫ్,రబీ సీజన్లకు సంబం ధించిన ధాన్యం మిల్లుల్లో నిల్వ ఉండటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం CMR (Custom Milling Rice) రైస్‌ను కొనుగోలు చేయకపోవడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో ఎఫ్‌సీ= రైస్‌ను కొనుగోలు చేసి ఉంటే ప్ర స్తుతం ఈ పరిస్థితి ఏర్పడేదే కాద న్నారు. ధాన్యంలో నల్లమచ్చ,తాలు వంటి సమస్యల కారణంగా రైతులు ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా ఉంటుందని, అదే సమయంలో ఎట్టి పరిస్థితు ల్లోనూ రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని మిల్లర్లకు స్పష్టం చేశారు. తరుగు పేరుతో రైతులకు ఇబ్బం దులు కల్పించవద్దని సూచించారు రైతులు ధాన్యాన్ని మిల్లులకు తర లించే ప్రక్రియలో ఎలాంటి సమస్య లు ఎదురైనా స్థానిక నాయకులు అందుబాటులో ఉండి సమన్వ యంతో వాటిని వెంటనే పరిష్క రించాలని అధికారులకు,నాయకు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,నాయకులు,అధికారులు మరియు మిల్లర్ల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి జననం తెలంగాణ పేద ప్రజలకు ఒక్కవరం. పోత్నక్ ప్రమోద్ కుమార్.





యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఆటోగ్రాఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్న క్ ప్రమోద్ కుమార్ పాల్గొని పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ... కోమటిరెడ్డి వెంకటరెడ్డి జననం పేద ప్రజలకు ఒక్క వరం గత 35 సంవత్సరాలు నుండి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా లో యువజన కాంగ్రెస్ నాయకుని గా అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర రాజకీయాలలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త న ప్రాణాల సైతం లెక్కచేయ కుం డా అమర నిరాహార దీక్ష చేసి రా ష్ట్ర మంత్రి పదవి కూడా రాజీనా మా చేసి తెలంగాణ రాష్ట్ర వెంకన్న గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వెంకన్న జన్మదిన పేద మధ్యతరగ తివిద్యార్థులకు యువకులకు పేద వర్గాల ప్రజలకు అన్నా అంటేనేను న్నానని విద్యాబుద్ధులు చెప్పించి ఉన్నత శిఖరాలకు ప్రతీక్ రెడ్డి ఫౌం డేషన్ ద్వారా ఎనలేని సేవలు చే స్తున్న కోమటిరెడ్డి వెంకన్నకు శ్రీ లక్ష్మీనరసింహస్వామిఆశీస్సులతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ యురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యా లతో వర్ధిల్లాలని యాదాద్రి భువన గిరి జిల్లా పక్షాన వెంకన్నకు హృద యపూర్వకంగాజన్మదిన శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాస్ చిన్న,పో కల నాగరాజు,చిన్నగారి బలరాం నువ్వుల రాజు,మసూద్,జంగిటి వరుణ్,దాసరి

# కూకట్ పల్లి సర్కిల్ డిసి కి శుభాకాంక్షలు తెలిపిన హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 23

ఇటీవల కూకట్పల్లి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు ని కూకట్పల్లి సర్కిల్ డిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకే మరియు గౌతమ బుద్ధుడి ఫోటో ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు కర్కనాగరాజు. అనంతరం వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోనీ సమస్యలను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరిస్తారని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్, ఐసిడి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ సంస్మరణ సభ



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 23

కూకట్‌పల్లి సుమిత్రా నగర్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయం వద్ద నిర్వహించిన శ్రీ కనకదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ సంస్మరణ సభ లో అనంత ప్రసాద్ శర్మ కి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులతో కలిసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ ముందుండి భక్తులతో కలిసి శ్రీ కనకదుర్గ దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆధ్యాత్మిక సేవలకు గాను అంకితభావంతో పనిచేసిన మహనీయులు అని వారి సరళ జీవనం, భక్తి భావం, సనాతన ధర్మ పరిరక్షణకు చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచాయి అని భక్తుల పట్ల ప్రేమాభిమానాలతో, మానవత్వ విలువలను చాటిచెప్పిన గొప్ప వ్యక్తిగా వారు చిరస్మరణీయులు అని అన్నారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కనకదుర్గమ్మ అమ్మ వారిని వేడుకోవడం జరిగింది.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషిమాత దేవాలయం లో అన్నప్రసాదం.



యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:

శ్రీ సీతారామాంజనేయ స్వామి స హిత సంతోషిమాత దేవాలయం లో ఈ రోజు అన్న ప్రసాదమున కు సహకరించిన దాతలు కీర్తిశేషులు కట్కామోజు వీ రస్వామి జ్ఞాపకా ర్థం వారి కుమారుడు కట్కామోజు ఉపేందర్ 25 కేజీ బియ్యం ఇవ్వ డం జరిగింది. మంచి నీళ్లు దాత ఇట్టబోయిన రాజు,డొప్ప హరికృష్ణ కూరగాయ లు ఇవ్వడం జరిగింది. జూపల్లి భూమయ్య పెంటయ్య 516 రూపాయలు అన్నప్రసాదాని కి ఇవ్వడం జరిగింది. వారు వారి కుటుంబసభ్యులకు అభక్తాంజనేయ స్వామి దీవెనలు కలగాలి. ఈ కార్యక్రమంలో పూజారులు,ఆ లయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముద్దగౌని మనీష్ గౌడ్.



ఎల్బీనగర్,మే 23,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ప్రజాసేవనే పరమార్థంగా భావిస్తూ నిరంతరం శ్రమించే జననేత తెలంగాణా రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎల్.బి.నగర్ యువనాయకులు ముద్దగౌని మనీష్ గౌడ్ బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది..

## రామదేవరావు హాస్పిటల్ సీఈఓ యోబు సార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కూకట్ పల్లి విలేకరులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 23

కూకట్ పల్లి రామదేవరావు హాస్పిటల్ సీఈఓ ఎన్ యోబు సార్ పుట్టినరోజు సందర్భంగా కూకట్పల్లి విలేకరులు తెల్ల హరికృష్ణ, రంజిత్, రాకేష్, సత్య, మారుతి, అనిల్, మహేష్ తదితరులు యోబు సార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కని అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోదీ ప్రభుత్వం రూ.1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది: జగ్గారెడ్డి..

హైదరాబాద్:




ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచన చేయాలని.. ఓటు ఎవరికో వేసి దేవుడిని ఏదో అడిగితే ఎవరూ ఏం చేయలేరని అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'భక్తి అంటే నాది.. నేను రియల్ ఎస్టేట్‌లో సంపాదించిన డబ్బులతో సీతారాముల కల్యాణం చేస్తాను. తెలంగాణలో ఒక్క బీజేపీ నేత అయినా నాలాగా చేస్తారా?. రాములవారి కల్యాణం చేసి నేనెప్పుడైనా ఓట్లు అడిగానా?. ఛత్రపతి శివాజీకి లేని మతం మీకెందుకు?. శివాజీ దగ్గర ముస్లింలు మంత్రులుగా పనిచేశారు. బీజేపీ నేతలు చదువుకోవాలి. ఆ పార్టీ వాళ్లు మాట్లాడితే హిందువులు అంటారు. రాజ్యాంగాన్ని తీసేసే కుట్ర బీజేపీ చేస్తోంది. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పాటుపడుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశ ప్రజలకు కవచం లాంటిది రాజ్యాంగం. కవచకుండలాలు ఉన్నంతకాలం కర్ణుడిని ఎవరూ చంపలేకపోయారు. అవి దానం చేశాక కర్ణుడి ప్రాణాలు పోయాయి. ఎన్నికల కమిషన్ ద్వారా ఓటు చోరీ చేసి కమలం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఓట్లను దొంగిలించి ఎంపీ సీట్లు గెలిచింది. దేవుడి పేరుతో, మతం పేరుతో, దొంగ ఓట్లతో ఆ పార్టీ గెలుస్తోంది. దేశ ప్రజలు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారు. రాజ్యాంగాన్ని తీసేస్తే మరింత ప్రమాదంలో పడతారు. దేశం 67 ఏళ్ల పాలనలో రూ.54 లక్షల కోట్ల అప్పు చేస్తే.. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది రాహుల్ కుటుంబం అధికారం కోసం ఏనాడూ తాపత్రయపడలేదు. ఆయనది ఆస్తులు, ప్రాణత్యాగం చేసిన కుటుంబం. ప్రధాని పదవిని రాహుల్ త్యాగం చేశారు. అధికారం చేపట్టిన తర్వాత మోదీ చేసిన మంచి ఒక్కటి చెప్పండి' అని మండిపడ్డారు..

## యువ ప్రతిభ గుర్తింపుకు యువజన క్రీడా వారోత్సవాలు

**గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ముగింపు వేడుకలు**
**ఉద్యోగ నియామక పత్రాలు, మెడల్స్, ప్రశంసా పత్రాల ప్రదానం**

హైదరాబాద్, మే 23:





తెలంగాణ రాష్ట్ర యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘన విజయాన్ని సాధించాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన యువజన క్రీడా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ ఇ కమిషనర్ యూత్ సర్వీసెస్ డాక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబా ద్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన యువతకు నియామక పత్రాలను అందజేయడంతో పాటు, మే 21న నిర్వహించిన స్పోర్ట్స్ డే పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు ప్రదానం చేశారు. అలాగే ఆరు రోజులపాటు నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక, యువజన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జాబ్ మేళాల్లో భాగస్వామ్యమైన పలు సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ మట్టిలో మాణిక్యాల్లాంటి ప్రతిభావం తులైన యువత దాగి ఉన్నారు. అలాంటి ప్రతిభను వెలికితీసి వారికి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. యువతను క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసం వైపు మలిచేందుకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కీలక వేదికగా నిలుస్తోంది" అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 99 రోజులపాటు మహాయజ్ఞంలా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో యువజన క్రీడా వారోత్సవాలు ప్రత్యేక గుర్తింపు సాధించాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు, క్రీడా శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ కార్యక్రమాలు విజయవంతమయ్యాయని ప్రశంసించారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 1 నుంచి 11వ తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో ఘనంగా జాబ్ మేళాలు నిర్వహించామని తెలిపారు. మే 18 నుంచి 23 వరకు ప్రతి రోజూ ప్రత్యేక కాన్సెప్ట్‌తో నిర్వహించిన కార్యక్రమాల్లో యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విశేష ఉత్సాహంతో పాల్గొన్నారని పేర్కొన్నారు. క్రీడలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, యువజన చైతన్యం వంటి అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలకు పరిశ్రమల శాఖ, ఐటీ శాఖ, జిల్లా యంత్రాంగం, స్పోర్ట్స్ అథారిటీ, యువజన సేవల శాఖలు సమిష్టిగా సహకరించాయని ఆమె వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ వారోత్సవాలు యువతను క్రీడా రంగం వైపు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సేవల శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్, స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ భాషా, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, "డీట్ "డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, టాస్క్ సీఈవో నితిన్ రెడ్డితో పాటు స్పోర్ట్స్ అథారిటీ, యువజన సేవల శాఖ, పరిశ్రమల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా యువత, విద్యార్థులు, క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించడం విశేషం. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు క్రీడా సంస్కృతిని గ్రామీణ స్థాయి వరకు విస్తరింపజేయడంలో ఈ కార్యక్రమాలు కీలకంగా నిలిచాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## కూకట్‌పల్లి ఏవిబిపురం భూదాన్ బాధితులకు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ భరోసా

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 23



కూకట్‌పల్లి ఏవిబిపురం లోని భూదాన్ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బాధిత కుటుంబాలు చేపట్టిన ధర్నాకు ఎంపీ ఈటల రాజేందర్ మద్దతు తెలుపుతూ భరోసా ఇచ్చారు. ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమంలో భాగంగా నిలువ నీడలేని నిరుపేదలకు ఒక్కో కుటుంబానికి 60 చదరపు గజాల చొప్పున సుమారు 850 కుటుంబాలకు స్థలాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా చిన్న చిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న పేదలకు ప్రభుత్వం ఇబ్బందులు కలిగించకుండా, వారికి పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి భూదాన్ బోర్డు భూమికి, ఐడిపిఎల్ పరిశ్రమకు సంబంధించి ఉన్న స్థల వివాదాన్ని పరిశ్రమల మంత్రి కుమార స్వామితో మాట్లాడి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి పేద ప్రజల స్థలం విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా సంపూర్ణ సమాచారం తీసుకుని అర్హులైన పట్టాదారులకు స్థలాలు అందేలా చూస్తానని చెప్పారు. ఇప్పటికే ఇక్కడి పట్టాదారులు కోట్ల చుట్టు తిరిగి, అలసిపోయి నానా అవస్థలు పడుతున్న బీద ప్రజల ఇబ్బందులను సాధ్యమైన తొందర్లో పరిష్కార మార్గం చూపుతానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. భూదాన్ భూముల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర నాయకులు ఎంజాల పద్మయ్య, జి శ్రీకర రావు, భూదాన్ బోర్డు కు చెందిన పలువురు పట్టాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి


యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:



యాదాద్రి పర్యటనకు పలు అభి వృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కొ రకు వచ్చినతెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రివర్యులు ఎనుముల రే వంత్ రెడ్డిని,ఎమ్మెల్యే కుంభం అనీ ల్ కుమార్ రెడ్డిని బిఎన్ తిమ్మాపు రం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి కలిశారు. ఈసందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంక ట్ రెడ్డి ముఖ్యమంత్రికి బస్వాపూర్ రిజర్వాయర్లో మా బిఎన్ తిమ్మా పురం గ్రామ పంట భూములతో పాటు మా స్థిర నివాసాలైన ఇండ్ల ను సైతం కోల్పోయి సర్వస్వం కో ల్పోతున్నామని తెలుపుతూ,మా కురావలసిన ఇండ్ల నష్టపరి హారం ఆర్అర్ కాలనీ అభివృద్ధి నిధు లు134 కోట్లు మంజూరు చేస్తే మా కు కేటాయించిన ఆర్అర్ కాలని లో పూర్తి స్థాయిలో ఇండ్లను నిర్మిం చుకుంటామని ఆర్అర్ కాలనీ అభివృద్ధి పనులు కూడా పూర్తవు తాయని తెలిపి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన ఆర్అర్ కాలనిలో కూ డా మౌలిక వసతులు రోడ్లు,మంచి నీరు,డ్రైనేజీ,స్కూల్ బిల్డింగ్ ని ర్మాణాలు అన్ని ఏర్పాట్లు చేసి కా లనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వర లో మీ నష్టపరిహారం విడుదల చే స్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పం దించి నష్టపరిహారాన్ని త్వరలో వి డుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరి యు నిరంతరం బిఎన్ తిమ్మాపు రం నష్టపరిహారనికై అహర్నిశలు కృషి చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి.కి మా బిఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు.

## బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు





యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆ లేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రో డ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంక ట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్టలో ఘనంగా వేడుక లు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్చే చేసి ము న్సిపల్ మహిళ కార్మికులకు,చీర లు పంపిణీ,చేయడం జరిగింది. ప్రజల సంక్షేమమేధ్యేయంగా ముం దుకుసాగుతున్న కోమటిరెడ్డి వెంక టరెడ్డి ఎల్లప్పుడూ పెద్దలకు అండ గా నిలుస్తూ,ప్రజాసమస్యల పరి ష్కారానికి కృషి చేస్తున్న నాయకు డిగాగుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకు లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభి మానులు మరియు మహిళలు పెద్దఎత్తున పాల్గొనిజన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.

# గతంలో మంత్రాలయంలో రాక్షస రాజ్యం నడిచింది

**-కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అత్తార్టీని నెంబర్ వన్ చేయడమే నా లక్ష్యం**
**-కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

మంత్రాలయం మే (23) తెహె ల్కా న్యూస్ :- లాడ్జి యాజమానులు గతంలో ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఒకవేళ చల్లించిన ఇక్కడ వాళ్ళు అ డబ్బు ను దోచేసి మంత్రాలయం లో రాక్షస రాజ్యం నడిపించారని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని జీపియస్ లాడ్జి లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఎవరైనా లార్జ్ యుజమానులు రెగ్యులరైజ్ చేసుకోవాలంటే త్వరగా ఎల్లారెస లో నమోదు చేసుకోవాలన్నారు. కూడా అనుమతి కోసం రెండు జిల్లా (కర్నూలు , నంద్యాల) కలిపి 3600 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొంతమంది ఎలాంటి



అనుమతుల లేకుండా ఇళ్ళు కట్టుకున్నా వారు బియస్పి కింద దరఖాస్తు చేసుకుంటూ వారి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రాలయం లో లాడ్జి , హోం స్టే నిర్మాణాలు జరిగాయని అప్పట్లో కుడా అనుమతి లేకుండా నిర్మించి , ప్రభుత్వం ఆదాయానికి గండి కొట్టారని , నేను 20 సార్లు మంత్రాలయం లో పర్యాటించి కూడా అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించడం జరిగిందని ,ఇప్పుడు మంత్రాలయం లో ప్రతి ఒక్కరు కుడా అనుమతి పొంది లాడ్జి నిర్మాణాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అర్థిటీ కి ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయం తో ఆదోని , అలూరు , పత్తికొండ , నంద్యాల , బనగానపల్లె నియోజవర్గాలకు దాదాపు రూ. 30 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు నియోజవర్గంలోని బనవాసి గ్రామంలో ప్రభుత్వం 110 ఎకరాలు కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ ఆర్థిటీ అధ్వర్యంలో కొత్త ప్లాటు వేయడం జరుగుతుందని , ఆన్లైన్లో ఈ ప్లాట్లు విక్రయాలు జరుగుతుందని , దీని వల్ల ప్రభుత్వానికి దాదాపు 10 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

# తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ నేతల ధర్నా

ఎల్బీనగర్,మే 23,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఖైరతాబాద్ జంట నగరాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు,మహిళలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తాగునీటి సరఫరాలో నెలకొన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో




దాదాపు రెండు నెలల నుంచి మంచినీటి సమస్య ఉందని చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు. అలాగే 750 ఎంజిడి అవసరముంటే 550 ఎంజీడి సరఫరా చేస్తున్నారన్నారు.మరి రోజుకు 12 వేల ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటన్న ఇట్టి ప్రభుత్వం పైపులైన్ ద్వారా సరఫరా చేయడం లేదని స్పష్టంగా అర్ధం అవుతుంది అని అన్నారు.కావున మంచినీటి సరఫరా విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు.లేని పక్షంలో మరింత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ భారస నాయకులు, ఉద్యమ కారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ఏళ్లుగా ఒకేచోటే.. బదిలీల్లో పారదర్శకత ఎక్కడ?

**-కలెక్టరేట్ మారినా.. ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే**

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే23 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆడిట్ విభాగంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పారదర్శకత కోసం ఆన్లైన్ కౌన్సెలింగ్,ఆప్షన్లు ఇచ్చినప్పటికీ,అమలులో అనేక లోపాలు బయటపడుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్,వికారాబాద్,సంగారెడ్డి జిల్లాలను చార్మినార్ జోన్‌లో కలిపి చూపించడం వివాదాస్పదంగా మారింది.ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాను ప్రత్యేక యూనిట్‌గా చూపకపోవడంపై ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. 67 పోస్టులకు గాను 61 మంది పనిచేస్తుండగా, కొంతమంది ఉద్యోగులు ఏడు నుంచి తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారు.బదిలీలు తప్పనిసరి అయినప్పటికీ, రాజకీయ మరియు ఆర్థిక ప్రభావంతో కొందరు ఉద్యోగులు తమ స్థానాలను వదలకుండా కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇతర జిల్లాల నుంచి బదిలీపై



వచ్చిన ఉద్యోగులకు సరైన ఆప్షన్లు లేకపోవడం వల్ల,వారికి ముఖ్యమైన పోస్టులు కాకుండా లూప్‌లైన్ పోస్టులు కేటాయిస్తున్నట్లు సమాచారం.దీంతో న్యాయం జరగడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.ఇక కలెక్టరేట్ ఖైరతాబాద్ నుంచి కొంగరకు మారినప్పటికీ,జిల్లా ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే కొనసాగుతోంది.ఇది పరిపాలనా పారదర్శకతపై సందేహాలు రేకెత్తిస్తోంది.కార్యాలయంలో పని చేస్తున్న తొమ్మిది మందిలో ముగ్గురు ఆడిటర్లు తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతుండటం గమనార్హం. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖల్లో ఆడిట్ తనిఖీలు సరిగా జరగడం లేదని, కేవలం నామమాత్రపు పరిశీలనలతో నివేదికలు పంపుతు న్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, కొంతమంది ఆడిటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతు న్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా, బదిలీ విధానం పారదర్శకంగా అమలు కాకపోవడం, ప్రభావశక్తుల జోక్యం పెరగడం వల్ల నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు నష్టపోతుండగా, వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోంది.

**రాజకీయ అండతో ఏళ్లుగా ఒకేచోటే ఉద్యోగులు**

రాజకీయ నాయకుల సహకారంతో కొంతమంది జిల్లా ఉద్యోగులు ఏళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం బదిలీలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, అమలులో పారదర్శకత లోపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులకు సరైన అవకాశాలు లేకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ఈ పరిస్థితులపై అధికారులు దృష్టి సారించి, బదిలీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రధాని మోదీతో మార్కో రుబియో భేటీ..

**భారత్-అమెరికా సంబంధాలపై కీలక చర్చలు..**

మే23 ప్రతినిధి:

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భారత్ పర్యటన తొలి రోజే ప్రధాని నరేంద్ర మోదీతో న్యూఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ భేటీలో కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, రక్షణ, వాణిజ్యం, ఇండో-పసిఫిక్ భద్రత అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. రుబియో ముందుగా కోల్‌కతాకు చేరుకుని మదర్ థెరిసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ప్రధాన కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఢిల్లీకి చేరుకుని ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. రుబియో భారత పర్యటనలో ముఖ్యంగా క్వాడ్ భాగస్వామ్యం, చైనా ప్రభావం, సరఫరా గొలుసులు, రక్షణ సహకారం, ఇంధన భద్రత వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి. భారత్-అమెరికా సంబంధాలను మరింత




బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరు దేశాల మధ్య భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించడంపై ప్రధాని మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి రుబియో మధ్య చర్చలు జరిగినట్టు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అలాగే స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపై కూడా ఇరువురి మధ్య ఫలవంతమైన చర్చలు జరిగినట్టు తెలిపారు.

బంగారం ధరలు
MANEPALLY
DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,59,060 | 10gms |
| 22 kt | ₹ | 1,45,800 | 10gms |
| SILVER | ₹ | 2,95,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# గోపికమ్మా చాలునులేమ్మా నీ నిదరా...!

నిద్ర అంటే కేవలం కళ్ళు మూసుకోవడం మాత్రమే కాదు. నిద్ర అంటే చైతన్యం లేకుండా జీవించడం. అనుభవాలను అనుభవించకుండా గడిపేయడం. జీవితం అనే మహాసముద్రంలో తెప్పమీద తేలిపోతూ, ఒడ్డు ఎక్కడుందో కూడా వెతకకుండా నిద్రపోవడం. ఈ నిద్ర భౌతికమైనది కాదు ఇది ఆత్మకు సంబంధించిన మత్తు, చేతనకు సంబంధించిన అలసట, హృదయానికి సంబంధించిన జడత్వం. మన దైనందిన జీవితంలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తున్నా, అంతరంగంలో ఎక్కడో ఒక తెలియని శూన్యంతో బతికేస్తున్నామంటే మనం నిద్రపోతున్నట్టే లెక్క. గోపికమ్మా చాలునులేమ్మా నీ నిదరా... ఈ అద్భుతమైన పదాలు చెవిన పడగానే మనలోపల ఏదో ఒక తీగ కదులుతుంది. ఒక మధురమైన పిలుపు వినిపిస్తుంది. ఎవరో మనల్ని సున్నితంగా తట్టి లేపుతున్నట్టు అనిపిస్తుంది. నిజానికి ఈ పిలుపు కేవలం బయటి నుండి రావడం లేదు ఇది మన అంతరంగం నుండి, మన మనోభావాల లోతుల్లో నుండి వస్తోంది. మన ఆత్మే మనల్ని మేల్కొలుపుతోంది.భారతీయ సాహిత్య సంప్రదాయంలో గోపిక పాత్ర కేవలం ఒక సాధారణ స్త్రీ పాత్ర మాత్రమే కాదు. గోపిక అంటే ప్రేమలో తన్మయమైన ఆత్మ. కృష్ణుని కోసం అహర్నిశలూ ఆరాటపడే పవిత్ర మనసు. దైవంతో ఐక్యం కోసం తపించే జీవి. ఆమె నిద్ర అంటే కేవలం నేత్రాల మూత కాదు అది మోహంలో మునిగిన స్వప్నావస్థ. అది లౌకిక బంధాలలో కరిగిపోయిన చేతన. అందుకే ఆ నిద్రను వదలమని అంతటా పిలుపు వస్తుంది ఎందుకంటే అసలైన జీవితం బయట నిరీక్షిస్తోంది, కృష్ణుని వేణుగానం దిశలన్నిటా వినిపిస్తోంది, ప్రభాతం సరికొత్త వెలుతురు తీసుకొస్తోంది!మనం సాధారణంగా లౌకిక ప్రేమను మరియు ఆధ్యాత్మికతను రెండు వేర్వేరు మార్గాలుగా భావిస్తాము. కానీ నిజమైన, నిస్వార్థమైన ప్రేమలోనే అత్యున్నత ఆధ్యాత్మికత దాగి ఉంది. గోపికల ప్రేమ ఇందుకు ఒక చక్కటి ఉదాహరణ. వారు కృష్ణుని అమితంగా ప్రేమించారు కానీ ఆ ప్రేమ కేవలం శారీరక ఆకర్షణకు లోబడినది కాదు. అది ఆత్మ నుండి పరమాత్మ వైపు సాగే ఒక అనంత యాత్ర. అది నేను అనే అహంకారాన్ని పూర్తిగా వదిలి నీవే నేను అని చాటిచెప్పే స్వయంసమర్పణ.ఈ నిష్కల్మషమైన ప్రేమలోనే జీవితపు పరమార్థం దాగి ఉంది. మనం ఎప్పుడైనా ఎవరినైనా నిస్వార్థంగా, సంపూర్ణంగా ప్రేమించినప్పుడు మనలో ఒక అద్భుతమైన మార్పు వస్తుంది. మనం మెరుగైన వ్యక్తులు అవుతాము. మనలో అహంకారం తగ్గుతుంది. ఇతరుల బాధలు మనకు సులభంగా అర్థమవుతాయి. జీవితపు నగ్న సత్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదే ప్రేమలో ఉన్న అసలైన ఆధ్యాత్మికత!కానీ మనం అజ్ఞానపు నిద్రలో ఉన్నప్పుడు ఈ ప్రేమను పూర్తిగా అనుభవించగలమా? ఆ గొప్ప అవకాశాన్ని కోల్పోతాం కాదా? అందుకే చాలునులేమ్మా నీ నిదరా అని ఆ మధుర పిలుపు వినిపిస్తోంది. లేవమ్మా, మేల్కో, సంపూర్ణంగా జీవించు, అందరినీ ప్రేమించు, ప్రతి క్షణాన్ని అనుభవించు!ఆత్మ మేల్కొలుపు అంటే ఏమిటి? ఇది కేవలం మతపరమైన అనుభవం లేదా ఆచారాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది ఒక ఉన్నతమైన జీవన విధానం. ఇది మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కొత్త కళ్ళతో చూడడం. ఇది మన లోపల దాగి ఉన్న అపారమైన శక్తిని గుర్తించడం. ఇది మన జీవిత పరమావధిని స్పష్టంగా అర్థం చేసుకోవడం.ఎంతో మంది మనుషులు జీవితకాలమంతా యాంత్రికంగా నిద్రపోయినట్టే గడిపేస్తారు. ఉదయమే లేవడం, పనులకు వెళ్ళడం, తిరిగి రావడం ఈ దినచర్య, అలవాట్లు, భయాలు, సందేహాల చక్రంలోనే బంధితులై ఉంటారు. ఇది నా వల్ల కాదు,నేను పుట్టినది ఇందుకే,ఇక మారడం అసాధ్యం ఇలాంటి పరిమిత నమ్మకాలు మనల్ని మానసికంగా నిద్రపుచ్చుతాయి.కానీ ఒక్కసారి మనం ఆ మానసిక నిద్ర నుండి మేల్కొన్నప్పుడు మన చుట్టూ ఉన్న ప్రతి క్షణం కొత్తగా కనిపిస్తుంది. ప్రతి చిన్న అనుభవం ఎంతో అర్థవంతంగా తోస్తుంది. ఎదురయ్యే ప్రతి సమస్య మనల్ని మనం నిరూపించుకునే అవకాశంగా కనిపిస్తుంది. ఈ అద్భుత మేల్కొలుపు వచ్చినప్పుడు మనం కేవలం కాలంతో పాటు జీవించడం మాత్రమే కాదు మన చేతులతో మన జీవితాన్ని అద్భుతంగా సృష్టిస్తాం!గోపికమ్మను మేల్కొలపడానికి వచ్చిన పిలుపు వెనకాల ఒక లోతైన విశ్వసందేశం ఉంది నీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకు. కృష్ణుని దివ్య వేణుగానం నీ కోసమే వినిపిస్తోంది. ప్రభాత బంగారు వెలుతురు నీ ప్రగతి కోసం వేచి ఉంది. జీవితం నిన్ను సాదరంగా పిలుస్తోంది. లే!మన జీవితంలో ప్రతి ఉదయం ఒక కొత్త అవకాశం. ప్రతి నిమిషం ఏదైనా మార్పును ఆహ్వానించే శుభసమయం. ప్రతి శ్వాస మనకు ప్రకృతి ప్రసాదించిన అపురూపమైన బహుమతి. కానీ ఈ బహుమతిని మనం ఎంతవరకు సద్వినియోగం చేస్తున్నాం? గోపికమ్మా చాలునులేమ్మా నీ నిదరా... అనే పిలుపు వెనకాల నిగూఢంగా ఉన్న సత్యం ఏమిటంటే సువర్ణ అవకాశాలు ఎల్లప్పుడూ శాశ్వతంగా ఉండవు. కృష్ణుడు ఎల్లప్పుడూ అక్కడే నిలబడి నిరీక్షించడు. కాలమనే ప్రభాతం ఒక్కసారే వస్తుంది. ఒకసారి గడిచిపోతే మళ్ళీ గతంలోకి వెళ్ళే అవకాశం ఎంతమాత్రం ఉండదు. అందుకే ఇప్పుడే, ఈ క్షణమే మేల్కో!జీవితంలో అనేక సువర్ణ అవకాశాలు మన ముందు వస్తాయి ఒక మంచి నిర్ణయం తీసుకోవడానికి, దెబ్బతిన్న ఒక సంబంధాన్ని బాగు చేసుకోవడానికి, ఒక ఆశయ సాధన కోసం కన్న కల వెంట పరిగెత్తడానికి, గతంలో చేసిన ఒక తప్పును సరిదిద్దుకోవడానికి, ఒక కొత్త విషయాన్ని ఆసక్తిగా నేర్చుకోవడానికి. కానీ మనం అజ్ఞానపు నిద్రలో ఉన్నంతసేపూ ఈ అవకాశాలు మన దగ్గరి వరకు వస్తూనే మళ్ళీ వెళ్ళిపోతాయి. అవి మనకు కనబడవు, వినబడవు, అసలు అర్థం కావు.

# బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి

## సందర్భంగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరం విజయవంతం







తెహె ల్కా న్యూస్ :-

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్‌లో ఉన్న (BLY )బిఎల్ వై హోమ్స్ వద్ద ప్రముఖ సంఘసేవకులు కీర్తిశేషులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు మరియు ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులచే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యానికి సంబంధించిన పలు రకాల వైద్య పరీక్షలు, సలహాలు అందించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు లేదా ప్రమాదాల బారిన పడిన వ్యక్తుల ప్రాణాలను కాపాడేందుకు సీపీఆర్ (CPR) ఎలా చేయాలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్ ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను ఎలా రక్షించవచ్చో వైద్య నిపుణులు ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ((BLY)బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బోయిని లక్ష్మయ్య యాదవ్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బోయిని శ్రీకాంత్ యాదవ్, మల్లేష్ యాదవ్, రాజేష్ యాదవ్, నాగుల్ పటేల్, దివాన్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, శ్రీశైలం కురుమ, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, నాగులు పార్నంది, పాలెం శీను, సత్యనారాయణ రాజు, సురేష్ యాదవ్, రాజు ముదిరాజ్, శివ కురుమ, మహేష్ గౌడ్, ఆంజనేయులు చౌదరి, రామారావు, సుబ్బారావు అనేక మంది ప్రముఖ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

## ఐకేపీ సెంటర్ల తనిఖీ చేసిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్





తెహె ల్కా న్యూస్ :-

మిర్యాలగూడ నియోజకవర్గ మాడ్గులపల్లి మండలం లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా సరే, 'కటింగ్' తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఐకేపీ ఏపీఎం ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక మంత్రి వివేక్ శ్రామిక బంధువులు

-నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

తెహె ల్కా న్యూస్ :-

శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కార్మికుల కనీస వేతనాలను పెంచి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి శ్రామిక బంధువులుగా మారారని సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కొనియాడారు. శనివారం పాలమాకులలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంత రావు ఫోటో ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఎదురు చూసిన కార్మిక వర్గానికి కనీస వేతనాలను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తియ్యటి వార్త చెప్పిందన్నారు. దాదాపు 12 సంవత్సరాల తర్వాత కనీస వేతనాలపై సమగ్ర సవరణ చేపట్టి, శ్రామికుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని 1.11 కోట్లకు పైగా కార్మిక కుటుంబాలకు నేరుగా లాభం చేకూరుతుందన్నారు. పెరిగిన ధరలు, ఆకాశాన్నంటిన జీవన వ్యయంతో కార్మికులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. జీవన వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగినా వారికి ఇప్పటి వరకు అందుతున్నది పాత వేతనాలే అని చెప్పారు. అసంఘటిత రంగాల్లో పనిచే సే కార్మికుల జీవితం చేతికి వచ్చినది నోటికి సరిపోని స్థితికి చేరిందన్నారు. ఇలాంటి సమయంలో మానవీయ కోణంలో సమస్యను చూసి ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా కార్మిక శాఖ మంత్రి వివేక్ కృషి చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఉపాధి రంగాలకు కొత్త వేతన నిర్మాణం తీసుకురావడం ద్వారా 'కార్మి కుల శ్రమకు తగిన గౌరవం' అనేభావనకు ప్రభుత్వం కొత్త అర్థం చెప్పిందన్నారు. నైపుణ్యం లేని కార్మికులకు దాదాపు 35 శాతం వరకు వేతన పెంపు ఇవ్వడం చిన్న విషయం కాదన్నారు. అర్థ నైపుణ్యం, పూర్తి నైపుణ్యం, అత్యంత(విశిష్ట) నైపుణ్యం కలిగి వర్గాలకు కూడా గణనీయమైన వేతన పెంపు ప్రకటించడం ద్వారా ప్రభుత్వం ప్రతి శ్రామిక కుటుంబానికి భరోసా కల్పించిందన్నారు. వేతన పెంపు నిర్ణయంలో ప్రభుత్వం సమతుల్యత వచ్చిందన్నారు. ఒకవైపు కార్మికుల సంక్షేమంమరోవైపు పరిశ్రమల అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమల ప్రతినిధులు, కోర్టు కేసులు, పొరుగు రాష్ట్రాల వేతనాలు, ద్రవ్యోల్బణ పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ప్రజల ప్రభుత్వం అంటే ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందనే అభిప్రాయం కార్మిక వర్గంలో వ్యక్తమవుతోందని తెలిపారు. ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా, శ్రామికుల జీవన ప్రమా ణాలు మెరుగుపడాలనే సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి కార్మిక ఉద్యమంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.



కార్మికులతో వారి కుటుంబానిది పేగుబంధమని తెలిపారు. ఆయన తండ్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడిన నాయకుడని చెప్పారు. సింగరేణి నుంచి సిర్పూర్ వరకు కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తుంటుందన్నారు. అదే కుటుంబం నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామి కార్మికశాఖ మంత్రిగా శ్రామికులకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడం కార్మిక వర్గంలో కొత్త నమ్మకాన్ని పెంచుతుందని తెలియజేశారు. సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలకు వేతన పెంపు అద్దం పడుతోందని తెలిపారు. తెలంగాణలో కార్మికుడి చెమటకు విలువ ఉందనే భావన ఈ నిర్ణయంతో బలపడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వరాజు రాములు, సందెబోయిన తిరుపతి, పొల్ల రాజు, సుద్దాల మహేందర్, వర్దోలు సంతోష్, బస్వరాజు స్వామి, ఎండీ యాకుబ్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు రూ.రెండు లక్షల విరాళం

-బెజుగం నర్మద,రవీంద్ర ప్రసాద్ దంపతుల సాయం

తెహె ల్కా న్యూస్ :-



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లితో పాటు తిమ్మాయిపల్లి మధిర భాషా గూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తిమ్మాయిపల్లిలోని చింత గుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతులు రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించారు. రాజగోపాలపేట ఎస్సై వివేక్, తిమ్మాయిపల్లి సర్పంచ్ చేర్యాల రాజు అభ్యర్థన మేరకు రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం చింత గుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయ నిర్వాహకుల ద్వారా ఈ డబ్బులను గ్రామ సర్పంచి చేర్యాల రాజుకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు, ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, చల్లారం రమేశ్ రెడ్డి, జింకల కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలి



- వంగ రాజేశ్వర్ రెడ్డి, యువ పారిశ్రామిక వేత్త

తెహె ల్కా న్యూస్ :-



గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లో జరిగిన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.పదివేలు విరాళం అందించారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో దేవాలయాల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ ముందుండే వంగ రాజేశ్వర్ రెడ్డి సేవా కార్యక్రమాలను గ్రామస్తులు ప్రశంసించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్, రాంపూర్ వార్డు సభ్యుడు, ముదిరాజ్ సంఘ సభ్యులు శ్రీనివాస్, వెంకటేశ్, యాదగిరి, గోవిందారం రవి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

-నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

తెహె ల్కా న్యూస్ :-






రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ చంద్రకళ తో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజినల్ రింగ్ రోడ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ పెద్ద ప్రాజెక్టును మన జిల్లాలో రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల ద్వారా వెళ్తుందని భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ చేయాలని రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వారికి వివరించాలి. ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి నష్టపరిహారం అందిన తర్వాత వారి నుండి భూమి రెవెన్యూ అధికారులు అధీనంలోకి తీసుకోవాలి. ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సేకరణ పూర్తి చేసిన నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం వారికి అప్పగించాలని ఆదేశించారు.

# క్రీడలు

## కోహ్లీ ట్రావిస్ హెడ్‌తో గొడవ

**-షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్ళిపోయిన విరాట్ కోహ్లీ!**



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక ఊహించని వివాదం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ మధ్య మైదానంలో చోటుచేసుకున్న మాటల యుద్ధం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో విరాట్ కోహ్లీ క్రీజులో ఉండగా, ఫీల్డింగ్ చేస్తున్న ట్రావిస్ హెడ్ ఆయనను ఉద్దేశించి ఏదో కామెంట్ చేశారు. అయితే హెడ్ అన్న మాటలకు కోహ్లీ తీవ్రంగా స్పందించారు. హెడ్ వైపు కోపంగా చూస్తూ.. 'నువ్వు వచ్చి బౌలింగ్ చెయ్, చూసుకుందాం' అన్నట్లుగా చేతులతో సైగలు చేస్తూ సీరియస్ అయ్యారు. అయితే ఈ గొడవ అంతటితో ముగిసిపోలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు ఆనవాయితీ ప్రకారం ఒకరికొకరు కరచాలనం (షేక్ హ్యాండ్) ఇచ్చుకునే సమయంలో అసలు డ్రామా జరిగింది. ట్రావిస్ హెడ్ నవ్వుకుంటూ కోహ్లీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి చేయి చాచగా, విరాట్ కోహ్లీ ఆయనను పూర్తిగా విస్మరించాడు. హెడ్‌ను కనీసం పట్టించుకోకుండా, ఆయన వైపు చూడకుండా నేరుగా ముందుకు వెళ్ళిపోయారు. మైదానంలో స్లెడ్జింగ్ సహజమే అయినప్పటికీ, మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా కోహ్లీ అంతటి పట్టుదలతో ఉండడం, షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం 'కోహ్లీ వర్సెస్ హెడ్' వివాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## విజయ్ శంకర్ వీడ్కోలు




భారత ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ ఐపీఎల్,దేశవాళీ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కొత్త అవకాశాలకు తోడు మరింత క్రికెట్ ఆడాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శంకర్ స్పష్టం చేశాడు. తమిళనాడుకు చెందిన ఈ 35 ఏండ్ల ఆల్‌రౌండర్ గత దేశవాళీ సీజన్‌లో త్రిపుర తరఫున ప్రాతినిధ్యం వహించాడు. 2018-19 మధ్య కాలంలో టీమ్ఇండియాకు శంకర్12 వన్డేలు, 9 టీ20ల్లో ఆడాడు. ముఖ్యంగా 2019 వన్డే ప్రపంచకప్‌లో శంకర్ అనూహ్యంగా జట్టులో చోటు దక్కించుకున్నాడు. అంబటి రాయుడును పక్కకు పెడుతూ సెలెక్టర్లు 'త్రీడీ' ప్లేయర్ అంటూ శంకర్‌ను ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో శంకర్ చెన్నై సూపర్‌కింగ్స్(2014, 15), సన్‌రైజర్స్ హైదరాబాద్(2017, 19, 21), ఢిల్లీ క్యాపిటల్స్(2018), గుజరాత్ టైటాన్స్(2022-24) ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు.

## ధోనీ గాయంతో దాగుడుమూతలు




ఒక గాయం తర్వాత మరొకటి..వెరసి సీఎస్కే స్టార్ ఎమ్మెస్ ధోనీ ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఈసారి ఐపీఎల్‌ను ముగించాడు. అయితే ధోనీ గాయంపై సీఎస్కే యాజమాన్యం...ఒక గాయం తర్వాత మరొకటి..వెరసి సీఎస్కే స్టార్ ఎమ్మెస్ ధోనీ ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఈసారి ఐపీఎల్‌ను ముగించాడు. అయితే ధోనీ గాయంపై సీఎస్కే యాజమాన్యం దాగుడు మూతలు ఆడిందని టీమిండియా మాజీ ఓపెనర్ కృష్ణమాచారి శ్రీకాంత్ (చిక్కా) విమర్శించాడు. అలాకాకుండా..అతడి గాయంపై స్పష్టత ఇచ్చి, ఫలానా మ్యాచ్‌లో బరిలో దిగుతాడనో, లేదంటే లీగ్ ఆసాంతం ఆడడనో చెబితే ఫ్యాన్స్ మానసికంగా సిద్ధమయ్యేవారన్నాడు. ఇక..మహీని ప్రపంచ దిగ్గజ బ్యాటర్లలో ఒకడిగా అభివర్ణించిన శ్రీకాంత్ అతడు ఈ ఐపీఎల్‌లో ఆడకపోవడాన్ని ఎవరూ మిస్‌కాలేదని వ్యాఖ్యానించాడు. 'నిజం చెప్పాలంటే ధోనీ ఆడకపోవడాన్ని ఎవరూ మిస్ కాలేదు. మహీ డ్రెస్సింగ్ రూమ్‌లో ఎందుకు లేడని మాత్రమే ఫ్యాన్స్ ప్రశ్నించారు. అంతేతప్ప ధోనీ మ్యాచ్‌లు ఎందుకు ఆడడంలేదని వారు అడగలేదు. ఏమైనా ధోనీ ఎరా ముగిసింది' అని శ్రీకాంత్ అభిప్రాయడ్డాడు.

## ఎలిమినేటర్ బరిలో హైదరాబాద్

**-టాప్‌లోనే ఆర్‌సీబీ -చెలరేగిన ఇషాన్, అభిషేక్, క్లాసెన్**

**-55 రన్స్‌తో బెంగళూరు చిత్తు**




హైదరాబాద్: టాప్-2లో చోటు దక్కించుకోవాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలు ఫలించలేదు. మరోవైపు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) 55 పరుగులతో చిత్తుగా ఓడినప్పటికీ.. ఆ జట్టు టేబుల్ టాపర్‌గానే నిలిచింది. దీంతో ఈనెల 26న జరిగే క్వాలిఫయర్-1లో ఆర్‌సీబీ-గుజరాత్ పోటీ ఖాయమైంది. ఇక సన్‌రైజర్స్ కూడా 18 పాయింట్లతోనే ఉన్నా రన్‌రేట్ పరంగా మూడో స్థానంలో నిలిచింది.

# బిజినెస్

## మార్కెట్లోకి రోర్ ఈవో బైకు



దేశీయ ఎలక్ట్రిక్ మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ ఒబెన్ ఎలక్ట్రిక్ మరో బైకును రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేసింది. రోర్ ఈవో పేరుతో విడుదల చేసిన ఈ మోటర్‌సైకిల్ ప్రారంభ ధర రూ.99,999గా నిర్ణయించింది. ఈ ధర కేవలం తొలి 10 వేల బుకింగ్‌లకు మాత్రమే వర్తించనున్నదని, ఆ తర్వాత ఈ బైకు ధర రూ.1,24,999కి పెంచుతున్నట్టు వెల్లడించింది. 3.4 కిలోవాట్ల ఎల్ఎఫ్‌పీ బ్యాటరీతో తయారైన ఈ బైకు సింగిల్ చార్జింగ్‌తో 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం మూడు సెకండ్లలో 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ బైకు గంటకు 110 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. కేవలం 90 నిమిషాల్లో 80 శాతం వరకు చార్జింగ్ కానున్న బ్యాటరీపై ఎనిమిదేండ్ల వ్యారెంటీని కల్పిస్తున్నది. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్(సేల్స్ అండ్ మార్కెటింగ్) హర్షవర్ధన్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ..ప్రస్తుతం తెలంగాణలో ఐదు షోరూంలు ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి వీటి సంఖ్య ను 25కి పెంచుకోనున్నట్టు చెప్పారు. కంపెనీ మొత్తం విక్రయాల్లో హైదరాబాద్ వాటా 10 శాతంగా ఉన్నదన్నారు.

## కరిగిపోతున్న విదేశీ నిల్వలు



గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు మళ్లీ కరిగిపోయాయి. ఈ నెల 15తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 8.094 బిలియన్ డాలర్లు తరిగిపోయి 688.894 బిలియన్ డాలర్లకు పడిపోయినట్టు రిజర్వుబ్యాంక్ వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితంవారంలో రిజర్వులు 6.295 బిలియన్ డాలర్లు ఎగబాకి 696.988 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రికార్డు స్థాయి 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్న విదేశీ నిల్వలు అంతే వేగంతో పడిపోతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు రూపాయి పాతాళంలోకి పడిపోవడం, ఫారెక్స్ మార్కెట్లో రిజర్వు బ్యాంక్ డాలర్లను భారీగా విక్రయించడంతో నిల్వలు అంతకంతకూ కరిగిపోతున్నాయి. గత వారాంతానికిగాను విదేశీ మారకం రూపంలో ఉన్న ఆస్తుల విలువ 6.483 బిలియన్ డాలర్లు తగ్గి 545.904 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. డాలరేతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురికావడం ఇందుకు కారణమని సెంట్రల్ బ్యాంక్ విశ్లేషించింది. అలాగే పసిడి రిజర్వులు 1.536 బిలియన్ డాలర్లు తగ్గి 119.317 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.

## ప్రెగాబాలిన్ దుర్వినియోగంపై ఆందోళన

**-అమ్మకాలపై ఆరోగ్యశాఖ కఠిన ఆంక్షలు**




నొప్పుల కోసం వాడే ప్రెగాబాలిన్ మెడిసిన్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ ఆంక్షలు విధించింది. ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఆ మందును అమ్మాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ప్రెగాబాలిన్ మందును దుర్వినియోగం చేస్తున్నట్లు ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. నరాల సంబంధిత వ్యాధులు, నొప్పులతో బాధపడేవారు.. పెగ్రాబాలిన్ మందును ఎక్కువగా వాడుతుంటారు. అయితే ఆ డ్రగ్‌ను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. పాపులర్ పెయిన్‌కిల్లర్ ప్రెగాబాలిన్‌ను షెడ్యూల్ హెచ్1 కేటగిరీలో చేర్చింది. ఈ హెడ్యూల్‌లో ఉన్న మందులు కొనాలంటే, కచ్చితంగా ప్రిస్క్రిప్షన్ కావాల్సిందే. ఫార్మసిస్టులు ఆ డ్రగ్‌కు చెందిన డాక్టరు చిట్టిని ఒకటి దగ్గర పెట్టుకోవాలని, ఆ తర్వాత ఆ డ్రగ్ వాడకం గురించి మూడేళ్ల వరకు పేషెంట్ వివరాలను సేకరించాలని కేంద్రం తన నోటిఫికేషన్‌లో తెలిపింది. ప్రెగాబాలిన్ ట్యాబ్లెట్ వినియోగంపై పలు రాష్ట్రాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఆ డ్రగ్‌ను యువత దుర్వినియోగం చేస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రెగాబాలిన్ అమ్మకాలపై కఠిన ఆంక్షలు పెట్టడం అంటే బాధ్యతను పెంచడమే అని ప్రభుత్వం తెలిపింది. అక్రమ మార్గంలో ఆ మందును వినియోగించడాన్ని నియంత్రిస్తున్నట్లు చెప్పింది. డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను అడ్డుకునేందుకు కఠిన ఆంక్షలు పెట్టాల్సి వస్తుందని ఆరోగ్య శాఖ పేర్కొన్నది. దీర్ఘకాలిక నొప్పులు, న్యూరోపథి, ఫిబ్రోమల్జియాతో పాటు నరాల సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ప్రెగాబాలిన్ మందును డాక్టర్లు సూచిస్తారు. అయితే ఆ డ్రగ్ మార్కెట్లో చాలా పాపులర్. కానీ కొందరు దీన్ని తప్పుగా వాడుతున్నారు. ప్రెగాబాలిన్ అమ్మకాలపై కఠిన ఆంక్షలు పెట్టడం అంటే బాధ్యతను పెంచడమే అని ప్రభుత్వం తెలిపింది. అక్రమ మార్గంలో ఆ మందును వినియోగించడాన్ని నియంత్రిస్తున్నట్లు చెప్పింది. డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను అడ్డుకునేందుకు కఠిన ఆంక్షలు పెట్టాల్సి వస్తుందని ఆరోగ్య శాఖ పేర్కొన్నది. దీర్ఘకాలిక నొప్పులు, న్యూరోపథి, ఫిబ్రోమల్జియాతో పాటు నరాల సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ప్రెగాబాలిన్ మందును డాక్టర్లు సూచిస్తారు దేశవ్యాప్తంగా అక్రమ రీతిలో ప్రెగాబాలిన్ అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించామని ఆరోగ్య శాఖ తెలిపింది. ఉత్పత్తిదారులు ఆ డ్రగ్‌పై షెడ్యూల్ హెచ్1 వార్నింగ్ అని రాయాలని పేర్కొన్నది. ప్రస్తుతం షెడ్యూల్ హెచ్‌లో ప్రెగాబాలిన్ డ్రగ్ ఉన్నది. ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఆ మందును ఫార్మసిస్టులు అమ్మాలని హెచ్ కేటగిరీ వెల్లడిస్తుంది. హెచ్1 కేటగిరీల స్ట్రాంగ్ యాంటీబయోటిక్స్, యాంటీ టీబీ డ్రగ్స్, హాబిట ఫార్మింగ్ మెడిసిన్స్ ఉంటాయి. యువత ఎక్కువగా ప్రెగాబాలిన్ మందును దుర్వినియోగం చేస్తున్నట్లు 2022లో పశ్చిమ పంజాబ్‌లో చేపట్టిన అధ్యయనం ద్వారా వెల్లడించారు.

# అవన్నీ ఫేక్ -బికినీ ఫొటోలపై స్పందించిన నటి రుక్మిణి వసంత్



'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కొన్ని బికినీ ఫోటోషూట్ క్లిప్స్ సోషల్ మీడియాలో విపరీతంగా హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కొన్ని బికినీ ఫోటోషూట్ క్లిప్స్ సోషల్ మీడియాలో విపరీతంగా హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రీన్ కలర్ బికినీ ధరించి ఆమె స్విమ్మింగ్ పూల్‌లోకి దిగుతున్నట్లు ఉన్న ఈ విజువల్స్ నెటిజన్లను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేశాయి. చుట్టూ కెమెరాలు, టెక్నీషియన్లు ఉండటంతో ఇది ఏదైనా అధికారిక షూట్ అయ్యి ఉంటుందని కొందరు భావించగా, మరికొందరు మాత్రం ఇది ఏఐ డీప్‌ఫేక్ అయ్యి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తంచేశారు. అయితే ఈ వివాదంపై తాజాగా నటి రుక్మిణి వసంత్ అధికారికంగా స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇంటర్నెట్‌లో తన పేరిట సర్క్యులేట్ అవుతున్న బికినీ చిత్రాలన్నీ పూర్తిగా ద్వారా సృష్టించిన నకిలీ ఫోటోలని ఆమె స్పష్టం చేశారు. ఆ చిత్రాలు పూర్తిగా తప్పుడు సమాచారంతో, కల్పితంగా సృష్టించబడినవని ఆమె పేర్కొన్నారు. బాధ్యతారాహిత్యంగా ఇతరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ ఇటువంటి మార్ఫింగ్ కంటెంట్‌ను తయారు చేయడం మరియు వాటిని వైరల్ చేయడం తీవ్రమైన నేరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తన టీమ్ చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, ఈ ఫోటోలను సృష్టించిన వారిపై, అలాగే వీటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రచారం కల్పిస్తున్న వారిపై సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నట్లు రుక్మిణి వెల్లడించారు. నెటిజన్లు ఎవరూ కూడా ఇటువంటి నకిలీ కంటెంట్‌ను ఇతరులకు షేర్ చేయవద్దని, వాటిని ప్రోత్సహించవద్దని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# 'కరుప్పు' బాక్సాఫీస్ దూకుడు

### -తమిళనాడులో మరో రూ.100 కోట్ల మూవీ..




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') బాక్సాఫీస్ వద్ద విజయపరంపర కొనసాగిస్తోంది. విడుదలైన కొద్ది రోజులకే ఈ సినిమా భారీ వసూళ్లు నమోదు చేస్తూ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందనతో ఈ చిత్రం తమిళ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. విడుదలైన వారం రోజుల్లోనే 'కరుప్పు' ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా తమిళనాడులో ఈ సినిమా సాధించిన వసూళ్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చకు కారణమయ్యాయి.గత తొమ్మిది నెలలుగా తమిళనాడులో ఏ సినిమా అందుకోలేని అరుదైన ఘనతను 'కరుప్పు' సాధించింది. కేవలం తమిళనాడు రాష్ట్రంలోనే రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూషన్ వర్గాలు కూడా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.సినిమా వసూళ్ల విషయానికి వస్తే.. తొలి వారంలో దేశీయంగా నెట్ కలెక్షన్లు రూ.113 కోట్లకు పైగా నమోదైనట్లు సమాచారం. ఎనిమిది రోజులకు ఈ సంఖ్య మరింత పెరిగింది. విదేశీ మార్కెట్‌లో కూడా ఈ సినిమా మంచి వసూళ్లు సాధిస్తోంది.చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# కేన్స్ వేడుకల్లో ఐశ్వర్యరాయ్


### -సరికొత్త లుక్‌లో మెరిసిన బాలీవుడ్ భామ!



ప్రపంచ ప్రఖ్యాత కేన్స్ చలన చిత్రోత్సవంలో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. ఈ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు దశకు చేరుకున్న సమయంలో ఆమె ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'లోరియల్' ప్రతినిధిగా హాజరైన ఐశ్వర్యరాయ్, ఈసారి ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన స్కల్ప్చరల్ గౌన్‌లో మెరిసిపోయి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇక ఐశ్వర్యరాయ్ కోసం అమిత్ అగర్వాల్ ఈ ఏడాది 'లుమినారా' అనే ప్రత్యేకమైన డిజైన్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. దాదాపు 1500 గంటల పాటు చేత్తో శ్రమించి ఈ దుస్తులపై డిజైన్ చేసినట్లు సమాచారం. వేల సంఖ్యలో క్రిస్టల్స్, ఎంబ్రాయిడరీ వర్క్‌తో శరీరంపై కాంతి కిరణాలు ప్రవహిస్తున్నట్లు ఉండేలా దీనిని రూపొందించారు.మరోవైపు ఫ్రెంచ్ రివేరా వేదికపై కెమెరాలకు ఫోజులిస్తూ ఐశ్వర్యరాయ్ అందరినీ ఆకట్టుకున్నారు. భుజాల నుండి రెక్కల తరహాలో విస్తరించిన డిజైన్, ముదురు నీలి రంగు ఈ గౌన్‌కు మరింత లుక్ తెచ్చిపెట్టాయి. ఈ లుక్ కోసం స్టైలిస్ట్ మోహిత్ రాయ్, డిజైనర్ అమిత్ అగర్వాల్ కలిసి పనిచేశారు. ఐశ్వర్య ఎలాంటి డ్రెస్‌లో కనిపిస్తారా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అఖిల్ 'లెనిన్' టీజర్ విడుదల

### డైలాగులతో ఆకట్టుకున్న అక్కినేని హీరో



అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'లెనిన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'లెనిన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది.ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. మరోవైపు అక్కినేని నాగార్జున సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా, 'లెనిన్' టీజర్‌ను విడుదల చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన టీజర్‌లో అఖిల్ స్టైలిష్ లుక్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్ కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన చెప్పిన డైలాగులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. "మనోడు వస్తున్నాడుడ", "నేను తప్పిపోయి రాలేదు.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చాడ" అంటూ అఖిల్ చెప్పిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ డైలాగుల్లో కనిపించిన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీజర్ విడుదలపై నాగార్జున కూడా స్పందించారు. తనకు ఈ టీజర్ ఒక సర్‌ప్రైజ్‌లా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. టీజర్ మొత్తం ఎంతో హాయిగా, ఆకట్టుకునేలా అనిపించిందని అభిప్రాయపడ్డారు. ఇటీవల వరుస సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న అఖిల్‌కు ఈ చిత్రం ఎంతో కీలకంగా మారింది. గత చిత్రాల ఫలితాల తర్వాత మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు 'లెనిన్' మంచి మైలురాయిగా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ చూస్తుంటే సినిమాలో యాక్షన్, భావోద్వేగాలు, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండబోతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో జూన్ 26న విడుదల కానున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పెద్ది' ఈవెంట్‌కు భారీ క్రేజ్

### -భోపాల్‌లో రామ్ చరణ్‌కు నార్త్ ఇండియా పవర్ టెస్ట్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా యువ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. గ్రామీణ నేపథ్యంతో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే మంచి హైప్‌ను సొంతం చేసుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సినిమాకు సంబంధించిన భారీ ఈవెంట్ మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా కోసం నేడు భోపాల్‌లో భారీ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ లైవ్ ప్రదర్శనతో పాటు సినిమాలోని కొత్త పాటను కూడా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ కార్యక్రమంపై అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. అయితే ప్రస్తుతం ఈ ఈవెంట్‌కు సంబంధించిన మరో వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిర్వాహకులు ఊహించిన దానికంటే చాలా పెద్ద స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా దాదాపు లక్ష మందికి పైగా అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయనే చర్చ కూడా సినీ వర్గాల్లో వినిపిస్తోంది. ఒకవేళ ఈ అంచనాలు నిజమైతే, గతంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' కోసం పాట్నాలో నిర్వహించిన భారీ ఈవెంట్‌కు సమానమైన స్పందన దక్కే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ కార్యక్రమం ద్వారా ఉత్తరాదిలో తెలుగు హీరోలకు ఉన్న ఆదరణ ఏ స్థాయిలో ఉందో స్పష్టమైంది. ఇప్పుడు అదే తరహా స్పందన రామ్ చరణ్‌కు కూడా దక్కుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్ చరణ్‌కు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడంతో, ఉత్తరాదిలో ఆయన మార్కెట్ ఎంత మేర పెరిగిందో ఈ ఈవెంట్ ద్వారా అంచనా వేయవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు 'పెద్ది' సినిమాను మేకర్స్ భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. కథ, నటీనటులు, సంగీతం, నిర్మాణ విలువల పరంగా ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిలబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక భోపాల్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి అభిమానుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# "టైమ్ వచ్చినప్పుడు నేనే లీక్ చేస్తా"

### -మెగా 158పై చిరంజీవి ఫన్ కామెంట్



158 మెగాస్టార్ చిరంజీవ హీరోగా మాస్ దర్శకుడు కేఎస్ రవీంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం "మెగా 158" అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ వేడుకకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిత్ర ప్రారంభోత్సవం అనంతరం మూవీ టీమ్ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. "ది స్పిరిట్ ఆఫ్ మెగా 158" పేరుతో విడుదలైన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఇందులో చిరంజీవి చేసిన సరదా వ్యాఖ్యలు అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి.ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. చిత్రంలో అనస్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. సంగీతాన్ని థమన్ అందిస్తున్నారు. అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com